క్లుప్తంగా

దోమల నివారణతో వ్యాధులు దూరం



రేపల్లె రూరల్: దోమల నివారణతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని డాక్టర్ షేక్ నేషిన్ అన్నారు. డెంగీ నివారణ మాసోత్సవం సందర్భంగా రేపల్లె అర్బన్ హెల్త్‌సెంటర్ సిబ్బంది పట్టణంలోని త్రిబుల్ ఎస్ హైస్కూలు విద్యార్థులతో మంగళవారం చేపట్టిన ర్యాలీని, ఆమె ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ సీసాల్లో వర్షపు నీరు చేరి దోమల వృద్ధికి కారణమవుతాయని తెలిపారు. వారంలో ఒక రోజు డ్రైడేని పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరైన జ్వరం, ఇతర వ్యాధులు బారిన పడితే.. వెంటనే వైద్యులను సంప్రదించి, చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం పురవీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మలేరియా శాఖ సూపర్‌వైజర్ ఎం.యల్లయ్య, డీపీఎంవో రత్నాంజలి, హెచ్ఏం కె.మణిమాల, ఏఎన్ఎంలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన శిక్షలు



తెనాలిరూరల్: రైల్వే ఆస్తులను ధ్వంసం చేయడం, నష్ట పరచడం వంటి చర్యలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడే అవకాశముందని తెనాలి రైల్వేస్టేషన్ మేనేజర్ టీవీ రమణ తెలిపారు. రైల్వే రూల్స్, రైళ్ల మీద రాళ్లతో దాడి చేడం, లెవల్‌క్రాసింగ్ వద్ద పాటించాల్సిన నిబంధనల గురించి రైల్వే అధికారులతో కలిసి మంగళవారం ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. తెనాలి మోరిస్‌పేటలోని రేపల్లె గేటు వద్ద ప్రజలతో మాట్లాడారు. రైల్వే ఆస్తులను నష్టం కలిగించూడదన్నారు. ప్రత్యేక న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు పడతాయన్నారు. రైల్వే శిక్షాస్మృతి గురించి వివరించారు. ఆయన వెంట ఆపరేషన్ సేఫ్టీ కౌన్సెలర్‌ఎంవీఎస్ గురునాథ్, ఇంజినీరింగ్ సేఫటీ కౌన్సెలర్ జి. హరినారాయణ, సిబ్బంది ఉన్నారు.

ప్రముఖ పసుపు వ్యాపారి జంపాల మృతి



దుగ్గిరాల(తెనాలి): ప్రముఖ పసుపు వ్యాపారి జంపాల వెంకట కృష్ణారావు(82) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఉన్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పసుపు వాణిజ్య కేంద్రమైన దుగ్గిరాలలో ప్రముఖ వ్యాపారుల్లో వెంకట కృష్ణారావు ఒకరుగా గుర్తింపు పొందారు. గ్రామ రాజకీయాలపై ఆసక్తితో 40 ఏళ్ల క్రితం గ్రామ సర్పంచిగా పోటీచేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. రెండో సార్లు సర్పంచిగా పనిచేశారు. దుగ్గిరాల మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగానూ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడిగానూ వ్యవహరించారు. తెనాలిలోని ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజి కమిటీలోనూ కృష్ణారావు కొనసాగారు. కృష్ణారావు అంతిమయాత్రను బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జంపాల మృతికి సంతాపంగా దుగ్గిరాల మార్కెట్‌యార్డుకు సెలవు ప్రకటించారు.

వైద్యవిద్యార్థులకు రూ.40 వేల సాయం



తెనాలి: రోటరీ క్లబ్ తెనాలి సేవలు శ్లాఘనీయమని రోటరీ క్లబ్ (నెం.3150) అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో మంగళవారం వైద్యవిద్యార్థులకు రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. క్లబ్ తెనాలి అధ్యక్షుడు పావులూరి రాంబాబు అధ్యక్షత వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రోటరీ క్లబ్ సేవల్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. రోటరీ సేవల్లో తన వంతు సాయం అందిస్తానని గణేష్ యూత్ వీరవల్లి మురళి చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన రూరల్ మండల గ్రామం అంగల కుదురులో ఉచిత నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. అంతర్జాతీయ పవర్‌లిఫ్టర్ షబీనాకు రూ.50 వేల ఆర్థికసాయం అందించనున్నట్టు తెలిపారు. వైద్యవిద్యార్థులు నిడుముక్కల మహేష్, మౌనిలకు ఆర్థికసాయం అందించిన కె.సుబ్రహ్మణ్యం, క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, జెట్టి శివరామకృష్ణప్రసాద్, ఈదర వెంకట పూర్ణచంద్, జీవీ నారాయణ, ప్రవీణ్, ఆలపాటి కిరణ్, నాగభూషణం పాల్గొన్నారు.

పారదర్శకతకు నిదర్శనమే 'జగనన్న సురక్ష'

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

పిట్టలవానిపాలెం: పరిపాలనలో పారదర్శకతకు నిదర్శనమే జగనన్న సురక్ష కార్యక్రమం అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. గోకరాజునల్లిబోయినవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం.. పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ఇప్పటికే గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చిందని తెలిపారు. కులమతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని కొనియాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తోందన్నారు. ఇప్పటి వరకు జగనన్న సురక్ష కార్యక్రమంలో అత్యధిక సేవలు అందిస్తున్న విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే పిట్టలవానిపాలెం మండలం ముందంజలో నిలిచిందని తెలిపారు. ఇందుకు కృషిచేసిన ఎంపీడీఓ మారుతీ శేషమాంబ, తహసీల్దారు కవిత, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. గోకరాజునల్లిబోయినవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాలకు విచ్చేసిన ఆయన తొలుత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు యేత్ర అశ్విని రెడ్డి, దబ్బుకూట మాధవరావు, బాపట్ల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలాశ్రీనివాసరెడ్డి, పిట్టు విఘ్నేశ్వరరెడ్డి, పిట్టు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీలు చేబ్రోలు కృపానందం, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కత్తికుమారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బొలగాని అరుణకుమారి, శ్యామల నాగిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ అల్లూరి సురేష్ బాబు, మంతెన గంగరాజు, గోవతోటి విజయ్, బడుగు ప్రకాశరావు, చేబ్రోలు రవికుమార్, ఈఓపీఆర్డీ కె.పద్మజ, సొసైటీ చైర్మన్ మండే విజయ్‌కుమార్, శ్యామల వీరారెడ్డి, కూసంపూడిదేవేంద్రరాజు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



మహిళకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఓలేరు/పెదపులివర్రు(భట్టిప్రోలు): మండలంలోని పెదపులివర్రు, ఓలేరు సచివాలయాల్లో మంగళవారం 'జగనన్న సురక్ష' క్యాంప్‌లు నిర్వహించారు. మండల ప్రత్యేక, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు పాల్గొని, పెదపులివర్రులో 2,200, ఓలేరులో 1,304 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచులు మేరుగ రంగారావు, నీలా ఉషారాణి, గొట్టుముక్కల రమాదేవి, ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, జేసీఎస్ కన్వీనర్ గోవర్ధనగిరి చిన బుజ్జి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ, తహసీల్దారు డి.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, జగనన్న సురక్ష మండల ప్రత్యేక అధికారి వినోద్, ఈవోపీఆర్డీ టి.ఊహారాణి, పంచాయతీ కార్యదర్శులు ఎ.శ్రీదేవి, శౌరి జోజి, సూపరింటెండెంట్ పరిశుద్ధరావు, ఏపీఎం జి.శ్రీమన్నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పాలనకు 'జగనన్న సురక్ష' నిదర్శనం

కొల్లూరు: కొల్లూరు సచివాలయం–3, కిష్కిందపాలెం సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు మంగళవారం నిర్వహించారు. కొల్లూరులో శిబిరంలో జెడ్పీటీసీ చొప్పర సుబ్బారావు పాల్గొని, ప్రత్యేకాధికారి రమణ, తహసీల్దారు ఎ. శ్రీనివాసరావు సమక్షంలో 1,180 ధ్రువపత్రాలను అర్జీదారులకు ఆయన అందజేశారు. కిష్కిందపాలెంలో ప్రత్యేకాధికారి రామదాసు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు 594 మందికి వివిధ ధ్రువ పత్రాలను అందజేశారు. వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, పొలిమట్ల ఆనంద్‌కుమార్, సర్పంచులు గుంటూరు నీలాంబరం, సూరపనేని వెంకటేశ్వరరావు, టి. కృష్ణమోహన్, వార్డు సభ్యురాలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చినపరిమిలో 'జగనన్న సురక్ష'

చుండూరు (భట్టిప్రోలు): చినపరిమి గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంప్ సర్పంచ్ మేరుగ సుభాషిణి అధ్యక్షతన జరిగింది. 1,291 ధ్రువీకరణ పత్రాలను అర్జీదారులకు అందజేశారు. మండల ప్రత్యేక అధికారిణి పి. జెన్నమ్మ, ఎంపీడీఓ టి.సుగుణమ్మ, తహసీల్దారు బి. కనుకదుర్గ, ఎంపీపీ జాలాది రూబెన్, చుండూరు సర్పంచ్ వుయ్యూరు అప్పిరెడ్డి, ఎంపీటీసీ అవుతు శివపార్వతి, ఉప సర్పంచ్ అవుతు సాయిబాబురెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండా శివప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, అధికారులు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నగరం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష శిబిరం ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. మండలంలోని ఈదుపల్లి, నగరం గ్రామాల్లో మంగళవారం 'జగనన్న సురక్ష' శిబిరాలు జరిగాయి. ఈదుపల్లిలో 1277, నగరంలో 1319 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, గ్రామ సర్పంచ్‌లు చింతల పవన్‌కుమార్, ఇంకోల్లు రామకృష్ణ, చింతల సుబ్బారావు, తాడివాక గౌరీ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను వినియోగించుకోవాలి

బాపట్ల అర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు అన్నారు . మంగళవారం ఆసోదివారిపాలెం, మరుప్రోలువారి గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. మరిప్రోలువారి పాలెం సచివాలయానికి 1,095, ఆసోదివారిపాలెం సచివాలయానికి 815 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎంపీడీవో, అధికారులు వాటిని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో బాపట్ల మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డిముక్కల డేవిడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గమిని కృష్ణమూర్తి, బాపట్ల ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, వార్డు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఓలేరులో ధ్రువపత్రం అందజేస్తున్న మండల ప్రత్యేక అధికారి, ఎంపీపీ, జెడ్పీటీసీ



కొల్లూరులో సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



చినపరిమిలో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రేపల్లె: నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ మాణిక్యం మంగళవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమె వివరాలు వెల్లడించారు. నగరం మండలంలోని అద్దంకివారిపాలెం, చినమట్లపూడి గ్రామాల్లో కార్యకర్త పోస్టులు, తాడివాకవారిపాలెం, శివంగులపాలెం, కొలగానివారిపాలెం గ్రామాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాని, ఓసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెద్దవరం అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు బీసీ–బి అభ్యర్థి, రేపల్లె మండలం నల్లూరుపాలెం–1లో ఆయా పోస్టుకు ఓసీ(ఓహెచ్), నల్లూరు నార్త్‌లో ఆయా పోస్టుకు బీసీ–డీ, రేపల్లె టౌన్‌లోని 23, 26 వార్డులకు సంబంధించిన ఓల్డ్ బరియల్ గ్రౌండ్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు బీసీ–డీ అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తకు 10వ తరగతి, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు గ్రామ పరిధిలో నివాసం కలిగి, వివాహితులై ఉండాలన్నారు. 21 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తును స్వయంగా అందజేయాలని చెప్పారు. పూర్తి వివరాలకు సంబంధిత అంగన్‌వాడీ కేంద్రంలోగాని, ఐసీడీఎస్ కార్యాలయంలోగాని సంప్రదించాలన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

భట్టిప్రోలు: భట్టిప్రోలుకు చెందిన కుందేటి కుమారి(32)అనే వివాహిత గత నెల 28 నుంచి కనుబడుటం లేదని ఆమె తల్లి గుండాల సుగుణ మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంబటి చంద్రశేఖర్ తెలిపారు.

రైల్వే క్వార్టర్స్‌లో గుర్తుతెలియని మృతదేహం

తెనాలిరూరల్: తెనాలి రైల్వేస్టేషన్ ఒకటో నంబరు ప్లాట్‌ఫాం శివారున ఉన్న రైల్వే క్వార్టర్స్ ఆవరణలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు మంగళవారం గుర్తించి పోలీసులకు సమాచార మిచ్చారు. త్రీ టౌన్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా సుమారు 40 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిఉన్నట్లు తెలిపారు. మృతదేహంపై ఎటువంటి దుస్తులు లేవు. మృతి చెంది వారం రోజులు అయి ఉంటుందని భావిస్తున్నారు. పోలీసులు స్థానికులను విచారించగా రైల్వే స్టేషన్ పరిసరాల్లో యాచిస్తూ జీవించేవాడని తెలిసింది. మృతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎం. విజయ్‌కుమార్ తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

పిట్టలవానిపాలెం: పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో రూ.7.50 కోట్లతో నిర్మించిన వైద్యశాల భవనాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని అన్నారు. అందులో భాగంగా పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో జనాభాకు మించి వైద్యశాలను నిర్మించడం శుభ పరిణామన్నారు. వైద్యశాల నిర్మాణంతో పాటు వైద్యులు, సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆధునిక హంగులతో వైద్యశాలను నిర్మించడం చాలా శుభరిణామని తెలిపారు. వైద్యశాల పరిసరాలను పరిశీలించి, వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యసిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



వైద్యశాల భవనాలను పరిశీలిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్లటౌన్: అమరులైన పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గుండెపోటుతో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ తన్నీరు వెంకటేశ్వర్లు భార్య నాగలక్ష్మికి మంగళవారం రూ.లక్ష కార్పస్ ఫండ్ నగదు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అద్దంకి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తన్నీరు వెంకటేశ్వర్లు ఏప్రిల్ 17న గుండెపోటుతో మృతిచెందినట్లు తెలిపారు. అతని భార్య నాగలక్ష్మి, కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరింటెండెంట్ కె.రాధిక తదితరులు పాల్గొన్నారు.



నాగలక్ష్మికి నగదు చెక్కు అందజేస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

ఊమెన్ చాంది మృతి తీరని లోటు

బాపట్ల అర్బన్: ఊమెన్ చాంది మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ బాపట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. మంగళవారం ఊమెన్ చాంది చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పఠాన్ రాజేష్ మాట్లాడుతూ 12 పర్యాయాలు శాసన సభ్యుడిగా, కేరళ ముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఊమెన్ చాంది పలు పదవులు చేపట్టారన్నారు. వివాద రహితుడిగా సమస్యలను పరిష్కరించి, కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, పార్టీ పటిష్టతలో ప్రధానంగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కట్ట లాజర్, సీనియర్ నాయకులు ధోనేపూడి రవి, తాజుద్దీన్ పాల్గొన్నారు.



ఊమెన్‌చాంది చిత్రపటానికి వాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ బాపట్ల నాయకులు

బాల్య వివాహాల నిషేధంపై అవగాహన

గుంటూరు రూరల్: బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమని, ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని అంకిరెడ్డిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు వల్ల కలిగే దుష్పరిణామాలు వివరించారు. సచివాలయ మహిళా పోలీసు సుగుణకుమారి విద్యార్థులకు బాల్యం, మానసిక పరిపక్వత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వలంటీర్స్, స్కూల్ సిబ్బంది, డ్వాక్రా, ఆశా, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధికి అండగా సంక్షేమ పథకాలు

'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి మేరుగ నాగార్జున

ఆలపాడు(వేమూరు): సంక్షేమ పథకాలు మహిళల జీవనోపాధికి అండగా ఉన్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. చుండూరు మండలంలోని ఆలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని మంత్రి వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలను మోసగించారన్నారు. పచ్చ నాయకులు తమ జేబులు నింపుకున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో మతం, పార్టీ, కులాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్తలూరు సాంబశివరావు, నాగిశెట్టి సురేష్, ఎంపీటీసీ ఉపర్ల ప్రశాంతి, ఎంపీపీ జాలాది రూబేను, సర్పంచ్ గాదె విజయమ్మ, గాదె శివరామ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు, ఉయ్యూరి అప్పిరెడ్డి, పందిపాటి ఏసు, సుబ్బారెడ్డి, ఆళ్ల వెంకట రమణారెడ్డి, వీరారెడ్డి, లాయరు గుమ్మడి రవి రాజా, అశోక్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

చుండూరు మండలంలోని మండూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు గాద శివరామ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి మేరుగ నాగార్జున పాల్గొంటారని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఆర్డీవో జగన్నాథం పార్థసారథి

రేపల్లె: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు డివిజన్‌లో ఓటర్ల జాబితా సవరణపై జరిగే ఇంటింటి సర్వేకు సంబంధించి అధికారులకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆర్డీవో జగన్నాథం పార్థసారథి కోరారు. డివిజన్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల రోజుల పాటు బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు కచ్చితమైన సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జాబితాలో తప్పొప్పులపై ఆయా పార్టీల వద్ద ఏదైనా సమాచారం ఉంటే తమకు అందించి, సవరణలకు సహకరించాలని ఆర్డీఓ కోరారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అంశంపై అధికారులతో పాటు రాజకీయ పార్టీలు యువతను చైతన్యపరిచి వారు ఓటు హక్కు పొందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, మణిలాల్, రాసంశెట్టి మహేష్, బేతపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చిస్తున్న ఆర్డీవో పార్థసారథి


ఇసుక లారీలు సీజ్

తెనాలిరూరల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సీజ్ చేశారు. కొల్లిపర వద్ద ఇసుక అక్రమంగా తరలుతోందన్న సమాచారంతో తెనాలి ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. రెండు లారీలకు ఎటువంటి అనుమతులు లేకుండ ఇసుకను తరలిస్తున్నట్టు గుర్తించారు. వాహనాలను సీజ్ చేసి కొల్లిపర పోలీసులకు అప్పగించారు.

జూదరుల అరెస్ట్

తెనాలిరూరల్: తెనాలి మార్కెట్ ఏరియాలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో వన్‌టౌన్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 1500 స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బుధవారం కోర్టులో హాజరు పరచనున్నట్టు పోలీసులు తెలిపారు.

విజ్ఞాన్ వర్సిటీకి రూ.20 లక్షల సీఎస్ఐఆర్ ప్రాజెక్ట్ గ్రాంటు



గ్రాంట్ సాధించిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్‌ను అభినందిస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలు

చేబ్రోలు: వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్ అండ్ ఫార్మాస్యూటికల్స్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీకాంత్‌కి న్యూఢిల్లీలోని సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)నుంచి రూ.20.14లక్షల ప్రాజెక్టు మంజూరైందని వర్సిటీ వైస్ చాన్సలర్ పి. నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ''మోనిటరింగ్ అండ్ మ్యాపింగ్ ఆఫ్ మైక్రో ప్లాస్టిక్ కంటామినేషన్ ఇన్ చిలికా లేక్ ఎకోసిస్టమ్ ఒడిశా, ఇండియా'' అనే అంశంపై పరిశోధనకుగాను రాబోయే మూడేళ్లకు ప్రాజెక్ట్ గ్రాంటు మంజూరైందన్నారు. సీఎస్ఐఆర్ ప్రాజెక్ట్ గ్రాంట్ సాధించిన ప్రొఫెసర్ కె.శ్రీకాంత్‌ను విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ పి.నాగభూషణ్ అభినందించారు.